జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 30-6-2025 పేజీలు : 5

జగిత్యాల, జూన్ 29: జనాభా లెక్కల సర్వేకు జిల్లా యంత్రాంగం సమాయత్తమవుతోంది. జనగణనకు సంబంధించి ఇటీవల కేంద్ర హెూంశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నమైంది. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, పర్యవేక్షణ అధికారుల నియామకం, సమకూర్చుకోవాల్సిన సామాగ్రి తదితర అంశాలపై దృష్టి సారించింది. ఇప్పటికే సిబ్బంది నియామకం, గ్రామాల వారీగా మ్యాప్‌లు తదితర వాటిపై కసరత్తులు జరుగుతున్నాయి. సాధారణంగా ప్రతీ పదేళ్లకోసారి జనాభా లెక్కలు వెల్లడిస్తారు. చివరిసారి 2011లో జనగణన చేపట్టారు. నాటి లెక్కల ప్రకారం జిల్లా జనాభా 7,70,833 మంది ఉన్నారు. ఆ తరువాత 2021లో లెక్కించాల్సి ఉండగా కరోనా కారణంగా ప్రక్రియ నిలిచి పోయింది. తాజాగా కేంద్ర ప్రభుత్వం జనగణన గెజిట్ విడుదల చేయడంలో జిల్లాలోనూ జనాభాను లెక్కించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో పేపర్ ద్వారా జనగణన చేపట్టగా ఈసారి డిజిటల్ మొబైల్ యాప్ ద్వారా సర్వే చేయనున్నారు. జనాభా లెక్కల సేకరణకు జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక క మిటీలు ఏర్పాటు చేయన్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డీఆర్‌డీవో, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ మరికొందరు అధికారులతో జిల్లా కమిటీ ఉంటుంది. మండల స్థాయిలో తహహసీల్దార్, ఏఎస్‌వో (అసిస్టెంట్ స్టాటిస్టికల్ అ?ధికారి)తో కమిటీ ఉంటుంది. తహసీల్దార్ జనాభా లెక్కల సేకరణ అధికారిగా, ఏఎస్‌వో సహాయ అధికారిగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులను ఎన్యూమరేటర్లుగా నియమించనున్నారు.



# జన గణనకు సన్నాహాలు

-ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర హెూంశాఖ

-సిబ్బంది జాబితా, గ్రామాల వారీగా మ్యాప్‌లు రెడీ -ఎన్యూమరేటర్లుగా ఉపాధ్యాయులు -త్వరలో విడతల వారీగా శిక్షణ

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

కాంగ్రెస్ ప్రజాపాలనలో రేషన్ కార్డుల అందజేత...

పది ఏళ్లలో పేదలకు అందని ఆహారభద్రత కార్డులు...

9 రోజుల్లో 9000 వేల కోట్ల రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం...

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి...

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), జూన్ 29

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.

4 లో..



## ప్రపంచదేశాలకు మోడీ రోల్ మోడల్

డా: చెన్నమనేని వికాస్ రావు

4



# పెద్దపల్లి పట్టణ పదో వార్డు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆరేపల్లి కొమురయ్య

పెద్దపల్లి జూన్ 29 (ప్రజాజ్యోతి)
పెద్దపల్లి మున్సిపల్ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఆదివారం నియమించారు మహాజన సోషలిస్ట్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంతిని చందు పట్టణ అధ్యక్షుడు పెరిక సాగర్ ఆధ్వర్యంలో నియమించారు పదో వార్డు అధ్యక్షుడిగా ఆరేపల్లి కొమురయ్య ప్రధాన కార్యదర్శి పెరిక కనకరాజు ఉపాధ్యక్షులు ఇరుగురాళ్ల సమ్మయ్య భానుచందర్ సహాయ కార్యదర్శి పెరిక అరుణ్ కుమార్ కార్యదర్శి పెరిక సంజీవ్ కోశాధికారి ఇరుగురాళ్ల అభిలాష్ సంయుక్త కార్యదర్శి మామిడిపల్లి ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు మామిడిపల్లి రాజేశం పెరిక క్రిష్టయ్య ఇరుగురాళ్ల సంపత్ సతీష్ పెరిక తిరుపతి ఆరెపల్లి శంకర్ ఆరెపల్లి సందీప్ పెరకరాజు పెరిక లింగయ్య



పెరిక విజయ్ పెరిక శ్రీకాంత్ మామిడిపల్లి వెంకటేష్ ఆరేపల్లి రాజు పెరిక పెరిక ప్రవీణ్ పెరిక సాది ఆరేపల్లి అనిల్ ఆరెపల్లి సతీష్ భూమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలి

కొనరావుపేట:జూన్.29(ప్రజాజ్యోతి)



మండలం లోని నాగారం గ్రామానికి చెందిన మ్యకల రామయ్య పెద్ద కుమారుడు మ్యకాల రాహుల్ వయసు (31) సంవత్సరాలు . గత 10 సంవత్సరాలు గా అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితం కాగా . కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రి లో చేర్చారు డాక్టర్ లు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని తెలుపగా నిరుపేద కుటుంబం కావడం వలన ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఎవరైనా దాతలు దయతలచి ముందుకు వచ్చి తోచిన విధంగా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవలని అన్నారు ఫోన్ పేపేగూగుల్ పే నంబర్ 9704518352

# దుర్గం ప్రమీల నగేష్ దంపతుల సేవలు స్ఫూర్తిదాయకం

## కవి, రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేష్



ఎన్టిపిసి,(ప్రజా జ్యోతి), జూన్ 29:
సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ దంపతుల సేవలు స్ఫూర్తిదాయకమని ప్రముఖ కవి రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేష్ అన్నారు. ఇటీవల దుర్గం ప్రమీల- నగేష్ దంపతులు ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో నూతనంగా ప్రారంభించిన సమతా గ్రంథాలయానికి ఆయన కొన్ని పుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గం ప్రమీల- నగేష్ దంపతులు ప్రజల్లో జ్ఞానాన్ని పెంపొందించే దిశగా వారి ఇంటినే లైబ్రరీకి కేటాయించి స్ఫూర్తివంతమైన ఆదర్శవంతమైన పనిని చేపట్టారన్నారు. నిత్యం బాల బాలికలు గ్రంథాలయానికి వచ్చి చదువుకునే విధంగా ప్రోత్సహిస్తూ, గ్రంథాలయానికి వస్తున్నటువంటి విద్యార్థులకు ప్రతిరోజు ప్రోత్సాహక నగదు బహుమతిని ఇస్తూ వారి ఆలోచన పుస్తక పఠనం వైపు మళ్లించే విధంగా ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ స్నేహ సాహితీ గ్రంథాలయం తరఫున కొన్ని పుస్తకాలను విరాళంగా వస్తున్నట్లు తెలిపారు. అక్కడి పరిసర ప్రాంతపు యువత విద్యార్థినీ విద్యార్థులు పెద్దలు అందరూ చదువుకునే విధంగా వారు చూడాలని తెలిపారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ తమను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ,నేడు సమత గ్రంథాలయానికి పుస్తకాలని బహుకరించిన ఏలేశ్వరం వెంకటేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని భవిష్యత్తులో కూడా ఎల్లప్పుడూ ఇదే విధంగా అండగా ఉండాలని ఆకాంక్షించారు.

# జగద్గురువుగా శ్రీకృష్ణ పరమాత్మను కొలుద్దాం

## గురుపౌర్ణమిపై ప్రచారం చేస్తున్న హుజూరాబాద్ కమిటీ సభ్యులు




చిగురుమామిడి, జూన్ 29, (ప్రజాజ్యోతి)
జగద్గురువుగా బావించి గురుపౌర్ణమి రోజున ఘనంగా పూజలు నిర్వహించా లని ఇందూ జ్ఞాన వేదిక సమితి సభ్యులు తెలియజేశారు. రానున్న గురుపౌర్ణమి పండుగను పురస్కరించుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల గొప్పతనం గురించి ఇంటింటికి దైవ జ్ఞాన ప్రచారం చేయడం జరిగింది. ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలన గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడిని జగద్గురువుగా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, గోపికృష్ణ, ప్రియాంక, అద్వితీయ, జ్యోతి, సరిత, తిరుపతి, రాహుల్, శ్రావణ్, సిద్ధార్థ్, సంతోష్, కుమారస్వామి, రాధిక, దైవ జ్ఞాన ప్రచారములో పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన ఉపాధ్యాయునికి సన్మానం

కరీంనగర్ బ్యూరో,జూన్ 29,(ప్రజాజ్యోతి)
అవిశ్రాంతంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు నారదాసుప్రభాకర్ రావును సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మిత్రులు అభిమానులు కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని కెమిస్ట్రీ భవన్ లో ఆదివారం ఏర్పాటుచేసిన పదవీ విరమణ సన్మాన సభలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి నేడు పదవి విరమణ చేసిన ప్రభాకర్ రావును పెద్ద పెల్లి పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు కిమ్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తో పాటు ఆయా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికను ప్రధానం చేశారు. అనంతరం పలువురు



మాట్లాడుతూ పదవి విరమణ చేసిన మీరు శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు.

# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

కొనరావుపేట:జూన్.29(ప్రజాజ్యోతి)



మండలం లోని ధర్మారం గ్రామంలో బిజెపి నాయకులు మైలారం వెంకటేశం - సాయి సుధ గార్ల కూతురు నామకరణ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి డాక్టర్ చిన్నమనేని వికాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ కొనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, రేగుల మల్లికార్జున్ డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ గోట్టె రామచంద్రం, బిజెపి సీనియర్ నాయకురాలు మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ ఆసరి దేవరాజు బైరగోని సురేష్, జింక వెంకటి బొల్లారం తిరుపతి ,డాక్టర్ మల్లేశం ,సుధగోని సాయి ,చేపూరి అజేయ ,శంకర్,ఏళ్ల రావు, మల్లబోయిని విజయ్,కదర్ల వికాస్,లంబ వేణు, జెలేందర్, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు

సుల్తానాబాద్ జూన్ 29 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను ప్రభుత్వం మంజూరి చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్యబీ 43, తేదీ: 27.06.2025 ద్వారా సుల్తానాబాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి రేండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ కు అదనపు కోర్టు మంజూరీ చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు లకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు గూడెపు దివాకర్ రావు, పబ్బతి లక్ష్మీ కాంత రెడ్డి, ఆవుల లక్ష్మీరాజం, మాదూరి ఆంజనేయులు, ఆలూరి శ్రీనివాసరావు, భూసారపు బాల కిషన్ ప్రసాద్, ఆకారపు సరోత్తం రెడ్డి, పడాల శ్రీరాములు, వొద్నాల రవీందర్ తో పాటు పలువురు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను

# విజయవంతం చేయాలి

**జీఎల్ బికె ఎస్ రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ**



**గోదావరిఖని , జూన్ 29 (ప్రజా జ్యోతి)**
దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని జీఎల్ బికే ఎస్ రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ పిలుపునిచ్చారు.ఆదివారం గోదావరిఖని ఐ ఎఫ్‌టియు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కార్మిక చట్టాల రద్దు,ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ,కనీస వేతనాల పెంపు,ఉద్యోగ భద్రత,ఉపాధి హక్కుల సాధన,దేశ రక్షణ కోసం జరుగుతున్న సార్వత్రిక సమ్మె అన్నారు.మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రవేటి కరణ నిలిపివేయాలని,బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని,ఉపాధి అవకాశాలను కల్పించాలని,8గంటల పని దినాన్ని పరిరక్షించాలని,కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.సింగరేణిలో పనిచేస్తున్న సంఘటిత,అసంఘటిత కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షు లు ఈ నరేష్, కార్యదర్శి గుండేటి మల్లేశం,రామగుండం రీజియన్ నాయకులు ఐ.రాజేశం, ఎస్.ప్రసాద్,చింతల శేఖర్,ఎం.కొమరయ్య, ప్రభాకర్,ఎన్ సి బాబు,పి.మొండయ్య,ఎడ్ల రవికుమార్ పాల్గొన్నారు.

## ఖని మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని , జూన్ 29 (ప్రజా జ్యోతి)**
రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని శివాజీ నగర్ డైలీ మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించారు. శనివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మార్కెట్‌ను సందర్శించారు.టి.యు.ఎఫ్.ఐ.డి.సి ద్వారా మంజూరైన రూ.2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని,ఈ నిధులతో రోడ్లు,డ్రైనేజ్ వ్యవస్థ,షెడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన వాణిజ్య వాతావరణం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఇందుకోసం తగిన సలహాలు సూచనలు అందజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో చూపించాలి

**బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 29**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి బిజెపి పార్టీ బలం ఏంటో చూపించాలని బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి వార్డు సభ్యుల విజయం కొరకు ప్రతి కార్యకర్త కంకణ బదులుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయం కోసం పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో జులై 4 శుక్రవారం రోజున మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి గ్రామాల్లో గల కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని సూచించారు దమ్మని అశోక్ పం జాల సతీష్ ముల్కోజు వెంకటేశ్వర్లు చల్ల చంద్రమౌళి కూసరాజు గుడ్ల నరేష్ కానుగంటి సతీష్ కొట్టే సతీష్ ఉల్లి రమేష్ శంకరాచారి జంగా రాజన్న ఎండి రఫీ కాసగోని నిర్మల సల్పాల బాలకృష్ణ రామగిరి మహేందర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన జూలై 7న ఎమ్మార్పీఎస్

# 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



**కొనరావుపేట:జూన్.29(ప్రజా జ్యోతి)**
30 ఏళ్ల పోరాటానికి అండగా ఉన్న సమాజంలోని పెద్దలను, ప్రతినిధులను సన్మానిద్దాం అని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ యేలగందుల బిక్షపతి మాదిగ పిలుపునిచ్చారు మండల కేంద్రంలోని సుద్దాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొబ్బల రాజయ్య మాదిగ ఆధ్వర్యంలో జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి జూలై 7న 31 సంవత్సరాలు గడుస్తున్నాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 జులై 7న మాదిగల హక్కుల కోసం ఉద్భవించిన దండోరా ఉద్యమం ఎస్సీల వర్గీకరణ కొరకు సమాజం అందించిన సంఘీభావం మద్దతుతో విజయం సాధించారని సూచించారు.

అదే సందర్భంలో కులం కోసం ఏర్పడ్డ సంఘటిత మైనప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో ప్రభుత్వాలతో విరోచితమైన పోరాటాన్ని కొనసాగించిందని అన్నారు ఆరోగ్య శ్రీ వృద్ధులు వికలాంగులు వితంతువుల పెన్షన్ల పెంపుతో పాటు ఆరు కిలోల బియ్యం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను యధావిధిగా కాపాడు%శీ%కోసం మహిళలపై రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 33 ఫాస్ట్ ట్రాక్ కోట్లు ఏర్పాటు చేసిందని మానవీయ కోణంతో ఉద్యమాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దక్కిందని అన్నారు గ్రామాల్లోని ప్రతి మాదిగ వాడల్లో పండగ వాతావరణాన్ని తలపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు అలాగే మనకు అండగా నిలిచిన అన్ని వర్గాలను సన్మానించాలని కోరారు 30 ఏళ్ల పోరాటంలో సమాజానికి అందించిన ఫలితాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి దండు స్వామి మాదిగ కుల సంఘ నాయకులు దొబ్బల దేవయ్య మాదిగ రాజయ్య మాదిగ కాంతయ్య మాదిగ లింగయ్య మాదిగ సంజీవ్ రాము ప్రణయ్ మైసయ్య నరేష్ దండు స్వామి శంకర్ బొడ్డు మధు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్**




**కొనరావుపేట:జూన్.29(ప్రజా జ్యోతి)**
మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శీనన్న సారధ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి ఇంటికి తెలిసెలా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని అలాగే మండల సినియార్ నాయకులతో మామెకమైతు యూత్ కాంగ్రెస్ సిద్దాంతాలను అనుసరిస్తూ ముందుకు కోనసాగాలని కోరారు. వేములవాడ నియోజకవర్గానికి ఎన్నడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి అభివృద్ధి పథకాన్ని ప్రజలకు చేరే విధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఒక సైనికుడిగా పట్టుదలతో కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ తీసుకునే కార్యాచరణకు యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండాలని అన్నారు. ఈ సమావేశంలో అబ్బసాని దినేష్, మూలిగే నవీన్, నక్క నవీన్, సూర్య ప్రశాంత్, బానోత్ అరుణ్, గొల్లపల్లి నవీన్, కూర నవీన్, సృజన్, చల్ల మురళి, డప్పుల కార్తీక్, గడ్డం శేఖర్, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, రాకేష్, సతీష్, గణేష్, వేణు, తదితరులు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రపంచదేశాలకు మోడీ రోల్ మోడల్

**డా: చెన్నమనేని వికాస్ రావు**





**కోనరావుపేట:జూన్.29(ప్రజా జ్యోతి)** ప్రపంచ దేశాలకు ప్రధాని నరేంద్ర మోడీ రోల్ మోడల్ అని బీజేపీ నేత డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు మీర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ మన్ కీ బాత్ ప్రసంగాన్ని నాయకులతో కలిసి వీక్షించారు నరేంద్ర మోడీ మాన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించడానికి. డా: వికాస్ బాబు టెలివిజన్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా మోడీ పాలన కోరుకుంటున్నారని అన్నారు. మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. యువత మోడీ బాటలో నడిచి దేశ ప్రగతికి కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, మండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ మాజీ సర్పంచులు తిరుపతి గౌడ్, బాపురెడ్డి అనిల్ , నాయకులు సుదగోని సాయికృష్ణ, ఆంజనేయులు, గుడిసె మల్లయ్య, కరుణాకర్ రెడ్డి, బుర్ర ఆంజనేయులు పందుగ సుధాకర్ సుధ గోని రవీందర్ గౌడ్ గుడిపాటి సుమన్ రాజేశం నారాయణ వెంకట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

**కాంగ్రెస్ ప్రజాపాలనలో రేషన్ కార్డుల అందజేత...**

**పది ఏళ్లలో పేదలకు అందని ఆహారభద్రత కార్డులు...**

**9 రోజుల్లో 9000 వేల కోట్ల రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం...**

**కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్ 29** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్లో ఓదెల మండలంలోని పలు గ్రామాలకు సంబందించిన నూతన రేషన్ కార్డులు 235 మంది లబ్ధిదారులు 27 మంది లబ్ధిదారులకు ? 27,03,132 /- రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మరియు 52 మంది లబ్ధిదారులకు ? 19,70,500/-రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు...ముందుగా జిలకుంట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై పేద కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు.ఓదెల మండల కేంద్రంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రైతులు పం డించిన ధాన్యం ఆకాల వర్షాలతో తడిసినప్ప టికీ ఒక గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేసి 48 గంటల్లో రైతు ఖాతాల్లో జమ చేశా మని, సన్నాలకు 500 రూపాయలు బోనస్ ఇచ్చాం అలాగే తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించా మని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు అలాగే రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ వేస్తున్నామని, సన్న వర్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, సన్నరకం. బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ వథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకురూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ.31, కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో తశిల్దార్ మండల అధికారులు కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్, అల్ల సుమన్ రెడ్డి, రెడ్డి రజినీకాంత్, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్, చింతరెడ్డి విజేందర్ రెడ్డి, పిట్టల రవి, చికట్ల మండయ్య, గుండేటి మధు, నాగపూరి రవి, పుప్పాల శెంకర్, చొప్పరి రాజయ్య, బైరి రవి గౌడ్, అంకం రమేష్, నిర్ల శ్రీనివాస్, సిరిశెట్టి రాహుల్, అంబాలా కొమురయ్య, బొంగేని శ్రీనివాస్,డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..



# ఖనిలో ఘనంగా బోనాల జాతర



**గోదావరిఖని , జూన్ 29 (ప్రజాజ్యోతి)** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆషాఢ మాసం పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే మైసమ్మ బోనాల జాతర ఘనంగా జరిగింది.ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతిరూపమైన బోనాల పండుగ ప్రజల అష్టైశ్వర్యాలకు సంకేతమన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి రాజ్ ఠాకూర్,స్థానిక ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మహా న్యూస్ టీవీ ఛానల్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**టి యు డబ్ల్యూ జే జిల్లా ఉపాధ్యక్షులు బాలే శివప్రసాద్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 29** రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గల మహా న్యూస్ టీవీ ఛానల్ పై దుండగులు దాడి చేయడానికి టి యు డబ్ల్యూ జే జిల్లా ఉపాధ్యక్షులు బాల శివప్రసాద్ శనివారం రోజున తీవ్రంగా ఖండించారు దాడి చేసిన వారు ఎంతటి వారినైనా పోలీసులు పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు

# బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఓర్పుల శ్రీనివాసులకు బిజెపి నాయకుల పరామర్శ



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 29** కాల్వ శ్రీరాంపూర్ మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఓర్పుల శ్రీనివాస్ యాదవ్ పెద్దపల్లి పట్టణంలోని శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు బాధితున్ని బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్ధన్ రెడ్డి తో పాటు ము లు కోజువెంకటేశ్వర్లు చల్ల చంద్రమౌళి సల్పాల బాలకృష్ణ నాగుల సుదర్శన్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఊసన్న పల్లె గ్రామ పాఠశాలకు విశాఖ చారి ట్రబుల్ ట్రస్టు 40 బెంచీలు అందజేత

**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 29**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లె గ్రామంలోని ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమికపాఠశాల కు విశాఖ చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా 40 బెంచీలను అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య తెలిపారు అడుగగానే బెంచీలు అందించిన ప్రస్తుత కార్మిక శాఖ మంత్రి మాజీ ఎంపీ ట్రస్టు స్వచ్ఛంద సంస్థ చైర్మన్ వివేక్ వెంకటస్వామి లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శోకాస్త్ర కుటుంబాలను పరామర్శించిన ఏమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల ,జూన్ 29, (ప్రజాజ్యోతి):
మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వివిధ కుటుంబల సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందించారు.మల్యాల మండల కేంద్రానికి చెందిన గసిగంటి అజయ్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, ఎమ్మెల్యే అతని కుటుంబ సభ్యులను కలిసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా కుటుంబానికి రూ 10,000 ఆర్థిక సహాయంగా ఇవ్వడం జరిగింది.అలాగే నూకపల్లి గ్రామానికి చెందిన బీనావేణి పెద్దన్న మృతి చెందడంతో, అతని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి రూ 10,000 సహాయం అందించారు.అదే గ్రామానికి చెందిన కనకట్ల హిమశ్రీ, నూలుగొండ భూమన్న , రాంగినేని జడల నర్సయ్య కుటుంబాలను కూడా ఏమ్మెల్యే పరామర్శించారు. వారి దుఃఖంలో కుటుంబాలకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యే వెంట బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్, మిట్టే శ్రీనివాస్, శనగరపు తిరుపతి, కనకట్ల జలంధర్, కమలాకర్, బండి రవి గౌడ్, బివి రమణ, ముద్దం శ్రీనివాస్, కట్కూరి ప్రశాంత్ తదితరులు హాజరయ్యారు.ం

## మల్యాలలో పెద్దపులి వేషధారులకు పోలీసుల హెచ్చరిక

మల్యాల,జూన్ 29, (ప్రజా జ్యోతి):




మల్యాల మండలంలో పెద్దపులి వేషం వేసే వారు తమ వివరాలను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని పోలీసులు ఆదేశించారు. ఈ వేషం వేయాలనుకునే రోజును ముందుగా తెలియజేయాలని, అలా చేయనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యస్.ఐ. నరేష్ కుమార్ స్పష్టం చేశారు. పెద్దపులి వేషం వేయాలనుకునే వారు తమ పూర్తి వివరాలతో పోలీస్ స్టేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. ఏ రోజు, ఎక్కడ వేషం వేస్తారో ముందే తెలియజేయాలి. ఇది భద్రతా ఏర్పాట్లకు సహాయపడుతుంది. ఈ నియమాలు ఉల్లంఘించినా లేదా ఈ ప్రక్రియలో ఏవైనా సంఘటనలు జరిగినా, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. పోలీస్ అధికారులు ఈ నిబంధనలు ప్రజా శాంతి భద్రతల కోసం మరియు వేషధారుల సురక్షితమైన నిర్వహణ కోసం అమలు చేస్తున్నారని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటా..

**-డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు**

సంగెం,జూన్29,(ప్రజాజ్యోతి):
ఎల్లవేళలా బీజేపీ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని ఎవరూ కూడా అధైర్యపడొద్దని బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు.ఆదివారం రోజున మండల కేంద్రానికి చెందిన బీజేపీ పార్టీ సంగెం 214 పోలింగ్ బూత్ అధ్యక్షులు స్వాగత్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే కాగా డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి రూపాయలు 37000 ఆర్థికసాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దామెఱుప్పుల చంద్రమౌళి(సి.యం),మాజీ ఎంపిటీసీ దేశినేని యాదగిరిరావు,జిల్లా కార్యదర్శి కూతురు రాజు,అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్,పవన్ సాయి,మాజీ మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి,సమ్మిరెడ్డి,గొర్ల కాపరుల సంఘం కన్వీనర్ జక్క చేరాలు యాదవ్,మండల కార్యదర్శి అనిల్,పోలింగ్ బూత్ అధ్యక్షులు ఉమేందర్,బెజంకి రాజు,నాలంచంద్రశేఖర్,బాష్పాక అశోక్,హనుమకొండ స్వామి,రమేష్,దాసరి నరేష్,సారమ్మ,ఓదెల శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికుడు వెంకటేశ్వర్లు కు ఘన సన్మానం



గోదావరిఖని, (ప్రజా జ్యోతి), జూన్ 29:
సింగరేణి కార్మికులుగా ఇల్లందు గెస్ట్ హౌస్ గోదావరిఖనిలో పనిచేసిన వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా ఆదివారం రోజున గోదావరిఖని బి గెస్ట్ హౌస్ లో బహుజన విజ్ఞాన వేదిక బాధితులు రిటైర్డ్ జిఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు తమ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వెంకటేశ్వర్లు తో పాటు ఇటీవల పదవీ విరమణ పొందినకొంతమందికి శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సన్మాన గ్రహీతలంతా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు పని చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వారందరూ వారి శేష జీవితంలో ఆయురారోగ్యాలతో, భార్యా పిల్లలతో మనమండ్లు మనమరాలతో సుఖసంతోషాలతో పది కాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ అంబేద్కర్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. డాక్టర్ అంబేద్కర్ చూపెట్టిన పే బ్యాక్ టు ద సొసైటీ మార్గంలో ప్రతి ఒక్కరూ తమ యొక్క సంపాదను, సమయాన్ని, జ్ఞానాన్ని అన్నగారిన నిరుపేద వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన విజ్ఞాన వేదిక నాయకులు, బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు, మాల మహానాడు నాయకులు, సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, దూట రాజు, జిమ్మిడి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కోరుట్లలో బలమైన శక్తిగా అవతరించిన ఎంఐఎం..

**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పై ఆకుపచ్చ జెండా ఎగరాలి**

**కోరుట్ల ఎంఐఎంలో చేరిన 250మంది యువకులు..సీనియర్ సిటీజన్స్**

**కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**





కోరుట్ల జూన్ 29 ప్రజాజ్యోతి ప్రతినిధి
రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా,సంస్థాగతంగా కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే, కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్, కరీంనగర్ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు.

ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్, ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇస్తా రెస్టారెంట్ లో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో యువకులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. వారందరికీ ఎంఐఎం పార్టీ గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీలో చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని, కోరుట్లలో కనీసం 15స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో మెట్ పల్లి, రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, గోదావరి ఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సిలర్ రేష్మ ఫర్జీన్, కార్యదర్శి వాజిద్,జాయింట్ సెక్రటరీ, ఖలీం,సురేష్,రహీమ్, హాఫీజ్ ఖురేషీ , మెట్ పల్లి అధ్యక్షుడు సదర్ అఖీల్ మెట్ పల్లి, ఇమ్రాన్ పెద్దపల్లి, రజియుద్దీన్ జగిత్యాల,పార్టీలో చేరినవారు ఎస్ఎంసి మాజీ చైర్మన్లు చాంద్ పాషా, నాజీరా నిషాత్, మౌలాన సులేమాన్ ఖాస్మి తో పాటు 250 మంది చేరారు. పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఇంచార్జ్ గా ఈ.వి. శ్రీనివాస్ రావు

హన్మకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 29, (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, భువనగిరి ఇంచార్జ్ ఈ.వి. శ్రీనివాస్ రావు నియమితులైన సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఘులాం అఫ్జల్ బియాబానీ (జనాబ్ ఖుస్రూ పాషా) సన్మానించారు.
ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు బట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ అబూ భక్కర్ పాల్గొన్నారు.